


"రావుగారూ!" పిలుపు విని ఆగిపోయాడు ఎం. ఎ. హిస్టరీ క్లాసునుండి బయట పడిన రావు. తెలుగు పిలుపు విని మనసు ఉప్పొంగింది. అదే, తెలుగు అనే సంతోషం లేకుండా ఓపిగ్గా పరిశీలించాడు. అన్నీ పాత ముఖాలే! భ్రమగాని తెలుగు వినే అదృష్టం కూడానా. కళ్లు కదిలాయి నిరాశతో నీరసించి.

"రావుగారూ!" క్లాసు మేటు కమల సమీపించింది.

ఏమిటా అన్నట్టు సంజ్ఞ చేశాడు.

'ఆ! ఆ! మిమ్మల్నే, ప్రిన్సిపాలుగారు నిన్న మీ వ్యాసం చూసి చాలా బాగుందన్నారు కదూ! పైగా పరీక్షల్లో అది ప్రశ్న వస్తుందని నా నమ్మకం. కొంచెం తీసుకురండి రెండు రోజుల్లో తిరిగి ఇస్తా...'

దారి సవ్యంగా లేదేమో, చిన్న మెరుపు కూడా లేదీమాటలు. కళ్లు తెరచే ఉన్నాయి కాని కమల నిష్క్రమణ తెలియలేదు.

"హలో! మిస్టర్ రావ్!" సురేష్ భుజం తట్టాడు. పోసలు వేసి బయల్దేరారు. కంగని నిద్రలేచి నడుస్తున్నట్టుంది రావుకి. రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఎవరి ప్రవేశం వాళ్లో కూడా తెలుసుకోలేకపోయినందుకు సిగ్గుపడ్డాడు. కమలకు ఇక్కడి స్త్రీలకు తేడా కనిపించదు. రీతి రివాజులూ, వేష భాషలూ ఉత్తరభారతదేశానివి. చాల కాలం క్రిందట వచ్చివున్నారేమో, అన్నీ అలవాటయి ఉంటాయని సరిపుచ్చుకున్నాడు.

మర్నాడు కాలేజీలో కమల కనిపించి "తీసుకొచ్చారా?" అనేంతవరకు ఏమడిగిందో గుర్తు లేదు.

'రేపైనా మర్చిపోకండి.'

మీకెందుకు కావాలన్నారని అందామని 'ఆగి నవ్వేశాడు

కాలం జరుగుతోంది. రావు మనసు మరోలోకంలో ఉంది. రోజూ ఏవేవో ప్రశ్నలు వేసే రావు ఊరుకుండా ఉంటే ప్రొఫెసరడిగాడు 'అనుమానాలు లేవా అర్థమయిందా పాఠం' అని. తలవూపి ఊరుకున్నాడు అర్థమయినట్టు.

'పరధ్యానంలో ఉన్నట్టున్నారే' కమల పలకరించింది లైబ్రరీలో పుస్తకం ముందుంచుకుని ఎటో చూస్తున్న రావును.

తేప్పరిలి "ఓ! మీరా కూర్చోండి." ఎదుటి సీటు చూపించాడు. ప్రక్కన ఉన్న వాళ్లు తలలెత్తి చూస్తున్నారు. కాసేపయ్యాక: 'కమలా దేవి గారూ! మిమ్మల్నో విషయం అడగాలనుంది."

"ఉష్ష్. మెల్లగా మాట్లాడండి ఇది చదువుకునే ప్రదేశం" ఓ పుస్తకం తెచ్చుకుంది చదువుదామని.

రావుకు ఒక్కసారిగా పరాభవమయింది. అభిమానం దెబ్బతిన్నది. అక్షరాలలో తెలు

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

## వచ్చే సంవత్సరాది ప్రత్యేక సంచిక

### సరికొత్త సీరియల్ ప్రారంభం

(మధ్యతరగతి కుటుంబాలకు వెలుగుబాటచూపే చక్కటి సాంఘిక నవల)

| | |
|---|---|
| **మీకు నచ్చిన వ్యక్తి** | **బాలలసంఘం** |
| వ్యాస రచన పోటీ ఫలితాలు | రచనల పోటీ ఫలితాలు |
| ★ | ★ |
| **సినిమా శీర్షికలో ప్రత్యేకాకర్షణ** | **ఆదర్శాలు - ఆచరణలు** |
| **సినిమా బ్యాలెట్** | (కథ: రచన - "అరవింద") |

ఇంకా మంచి కథలు, వ్యాసాలు, గేయాలు, పండుగచిత్రాలు.

ప్రత్యేకాకర్షణలతో కూడిన ఈ సంచిక కాపీ నేడే రిజర్వు చేసుకోండి.


...గులా ఎవరైనా మాట్లాడదామంటే ఇంత అహంభావమా! అసలు స్త్రీల స్వభావమే అంత -- అంతే జుట్టు, పొట్టి కాళ్ళు. సమయానుకూలంగా తెలివిగా మాట్లాడే విధానం తమ సొంతమని గర్వం. ఎదుటి వాళ్ళను తమ చుట్టూరా పరిభ్రమింప చేసుకోవాలనే పిచ్చికోరిక. కల్మషరహితంగా మాట్లాడినా ఏవో అర్థాలు తీసుకుని మహా జ్ఞానుల్లా బోధించబోతారు. భరింపరాని దూషణలను సైతం, సహనంతో శాంతంగా చెప్పి సభ్యపురుషులుగా తమ శీలా న్యాయాలను... వేలు ఎదటి వాళ్ళంటే సప్తసముద్రాలల్లోని నీళ్ళు తమ కళ్ళల్లోకి ఎరువు తెచ్చుకుంటారు అంతా నటన! పచ్చి మోసం! తేనెపూసిన కత్తులు... కావు పుస్తకం మూసి చరాచరా బయటకు వచ్చాను. సైకిలు తాళం తీస్తుంటే చల్లని చేయి ఆపివేసింది. తలెత్తి చూశాను. కమల!

'క్షమించండి. అలా బాధ పడతారను కోలేదు' అంది, మీదింతి తెలిసి హృదయమా అన్న జాలితో.

ఇదొక ఎత్తు. తప్పిపన్నాగం. నాగస్వరం విన్న నాగరాజులా తలెగ్గింది నా కోపం. రవి అస్తమించే వేళయినా రక్తం ఉడుకెత్తింది. సైకిలు స్టాండు తీశాను జవాబు తిరాజాగా.

"ఇంత చిన్న విషయానికే హృదయాన్ని గాయపరచుకుంటారనుకోలేదు!" ప్రశాంతమైన కేరాళోపణ ఇది చిన్న విషయమా! గాయం తను చేసుకున్నాడా!

"ముందుగా మీ మనసు గాయపడినట్లుంది" శాంతంగా చెప్పినా చివాసి కోపం దాగలా.

"పక్కన వాళ్ళు డిస్టర్బ్ అవుతారని ఆలాగన్నాను"

"మీరు పలకరించినప్పుడో!" ప్రశ్న పరీక్ష.

"తప్పంతా నాదేనని ఒప్పుకుంటాను. క్షమించండి" మరో నిమిషంలో ఏమన్నంతం కాంగ్రెసు సిద్ధం అన్న సూచన.

నా కోపం క్రమక్రమంగా తగ్గుతున్నదని నా 'టాపిక్' మార్చాను.

"మీ దగ్గర లేబుగు?..."

...మనకు అర్థం కాని "ఊ" అంది ఎంగ? కన్నట్లు చూసింది.

"కొంచెం మీ కథ చెప్పుకోండి. అంటే స్త్రీ మన దగ్గరున్న రెండుగుణాలు చాలవేమో!"

కమల బుగ్గలు మరింత ఎరుపెక్కాయి. స్త్రీలంటే తెల్పకింత అపహాస్యమైన అభిప్రాయ మేమిటో

"మర్చిపోయా! మీరేదో కావాలన్నారు గదూ" మనయామ్నుంచీ వేధిస్తున్న ప్రశ్న వేశాను

"మీరు మొన్న ప్రిన్సిపాలును మాపించిన ఎస్సే"

"రేపు తీసుకొస్తానెండి" వెళ్ళిపోయాను.

"కాదు పదిగంటలలో వలసరావాలి" ఆజ్ఞ. అధికారమా! ఏమని జవాబివ్వాలో అంతరాంతర హృదయాలమధ్య సంధి కుదరటం లేదు.

ఇంకొన్ని నిముషాల్లో మిలిటరీ ఆఫీసు లేదూ! అంగుళాల కదిపి తీసుకొస్తారు మిత్రుల్ని. మరో విషయం. భోజనం చేసి రండి..." అహ్వానించటమే గాని, అనుమతి పొందనవసరం లేద

# రాఘవ-కమల

ష్టట్లు వెళ్ళిపోయింది కమల.

ఎలాగూ ఈరోజు చదవాలని "మూడ్" లేదు షికారుకు వెళ్ళివచ్చినట్లూ ఉంటుంది గదా అని, ఆహ్వానాన్ని మన్నించమని హృదయానికి సిఫార్సు చేశాడు.

ఎంత త్వర పడినా గంటన్నరకుగాని టాయిలెట్ ప్రెస్సింగూ కాలా. సైకిలెక్కితే గంటన్నర శ్రమా వృధా అని రిక్షా మీద బయల్దేరాడు.

ఆఫీసుముందు నిలబడున్న ముసలిజవాను "మీకోసం గంటనుంచి ఎదురుచూస్తున్నా. వెళ్ళొండి" హిందిలో మొదలెట్టాడు.

"మీదీ దొరగారి క్షేమేనా? వారికిబంధువులా?...అధికంగా విపులీకరించి చెపితే హిందీభాషా పరిజ్ఞానం దెబ్బతింటుందని "అవును" "కాదు" మాటలలో జవాబులిస్తున్నాడు.

కాలింగు బెల్లు మ్రోగిన రెండునిమిషాలలో తలుపుతీసి చిరునవ్వుతో ఆహ్వానించింది కమల ముఖంమీది బిందువులను తువ్వాలతో అద్దుకుంటూ.

"మాటవరసకంటే నే భోజనానికి తయారయారేమిటా అని ఖంగారు పడుతున్నారా?"

"ఎవరైనా వస్తే మీకలాఅనుభవం అవుతుంగా?"

"జేబులో విటమిన్లు లేకపోతే ముఖం. తపవకపోయినా హృదయం నీరుకార్చేది!"

"ఇక్కడ అన్నీ ఉన్నాయి గానటి వాకా అనుభూతి కలగలేదు వంటవాడికి సెలవిచ్చి ఆ డ్యూటీ నేను తీసుకున్నా. అందువల్ల ఈస్థితి..."

"అదృష్టవంతుణి..."

కోపంతెచ్చిపెట్టుకుంది కమల. "జాలైనా లేదు మీకు నేనిలా కష్టపడుతున్నందుకు"

"జాలిలేకపోతే రెండు సంవత్సరాలనుండి..."

"నుంచునే మాట్లాడుతున్నారే భలేవారు. ఆ గదిలో కూర్చోండి. అయిదునిమిషాల్లో డ్రెస్సుమార్చుకొస్తా" అంటూ లోనికివెళ్ళింది కమల.

రావు కమల రీడింగురూములో కెళ్ళాడు. చాల ముచ్చటగా ఉంది. సైజుల వారీగా పుస్తకాలు పేర్చబడి ఉన్నాయి. టేబిల్ లైటు, ఫాను, ఇంకా టేబిల్ మీద ఉండవలసిన సామగ్రంతా ఉంది అయినా అంతః కలహాలు లేకుండా క్రొత్తగాజేరిన బడిపిల్లల్లాగ నిశ్శబ్దంగా ఉన్నాయి. రేడియో కుశలప్రశ్నలు వేయమన్నట్లు చూస్తోంది. మాటకు జవాబీయదేమోనని చేయివేశాడు. చలాకీతనం చూపమని 'సిలోన్' పరుగెత్తింది క్రొత్తిగి మీద చేయివేస్తే పరుగెత్తినట్లు. "ఓ! తేరా క్యాకహనా..." రేడియో కంఠం ఎత్తింది "లోపలికి రావచ్చా?" మరో గానంలా వినిపించింది.

ప్రక్కకు తిరిగి చూశాడు కమలే! ఆ చీర, ఒంటిజడ, జడమీద పూలముద్ద, నుదుటిమీద తిలకం...వందనయాపైసల ఆంధ్ర స్త్రీ మూర్తి. రావు కనురెప్పలార్పకుండా చూస్తుండిపోయాడు మొహమాటం లేకుండా.

కమలముఖం గంభీరంగా పెట్టింది "నిప్పులార్పేశాను. [illegible] చెప్పండి."

"ఏమిటీ!" కలలో జవాబిచ్చినట్లుంది.

"దృష్టితగిలితే అరవీస మిరపకాయల్ని ఆహుతి చేయాలి"

"దృష్టి తగలవద్దనుకుంటే రెండుజడలూ, పంజాబీ డ్రెస్సూ..."

"మీ సలహాలు తర్వాత. ముందు భోజనానికిపదండి."

రావు మెల్లగా ఆమె ననుసరించాడు విజృంభిస్తున్న ఊహాలకు సంకెళ్ళు వేస్తూ. కర్మకాలి కొంపలే తినాలేమోనని సంకోచిస్తున్న రావుకు అన్నం చూడగానే కళ్లు మెరిశాయి. మిగిలిన వస్తువులమీదకు చూపులు దొర్లటంతో లాలాజల కోశాలమూలనుండి భాండాముద్వారా వరదలై నది ప్రవహిస్తున్నట్లయింది. ఆకలి తొంగి చూస్తోంది. అలసిన అతనికి నిరాహారదీక్ష పూనుతుంటేమో! తనంతటతానే కొసరి కొసరి పేటులో వేసుకుంటున్నాడు. "మీకా శ్రమెందుకు? కూర్చోండి..." కమలవడ్డించబోయింది.


"ఇంకేమీ అవసరం లేదు"

"మరీ కోపమా?"

"భలేవారు, మాటలతో చంపించేట్లున్నారు. ముందుతిననీయండి"

"అచ్చా! మీ యిష్టం"

రావు తింటూంటే కమల ఆశ్చర్యపోయి చూస్తున్నది. 'మాయాబజారు' సినిమాలో ఘటోత్కచుడు గుర్తుకొచ్చాడు. అం



వంటకాలను ఎంత ముఖం వాయకపోతే ఇలా నిస్సంకోచంగా అంటారు! కమలకు జాలి వేసింది.

"హోటలు భోజనం బావుంటుంది లేదా..." వాళ్ళ కొరుక్కుంది అప్పుడే పూర్తి చేసిన రావు అన్నాడు "ఫర్వాలేదు. ఇక మాట్లాడండి... అరె మీరు భోజనం చేయ లేదే! ముందునే ఉన్నారు కానివ్వండి..."

"నేను తర్వాత..."

"కాదు. మీరు భోంచేస్తూ ఉండండి. నేను కబుర్లు చెబుతూంటా" అంటూ రావు, మధ్య మధ్య కమల ప్రశ్నలు వేస్తూంటే చెప్పుకుపోతున్నాడు.

"మాది విజయవాడ. నాన్నగారు వ్యాపారం చేస్తూంటారు. తల్లి లోకంతప్ప మిగతావి పట్టనంగా ఉన్నాయి. ఎంత ఆప్యాయంగా ఉన్నా నాన్నగారంటే అదో విధమైన భయం. నా ఉద్దేశ్యం తెలుసుకోకుండా నేను తను చెప్పినట్లు చేయమంటారు. మొదట్లో అర్థంకాకపోయినా కొంతకాలం పోయాక తెలిసింది అన్నీ నా మంచికేనని.




## మన హస్త నిర్మిత శిల్ప ఖండములు

మీరు భారతీయులచే స్వయముగా తయారు చేయబడిన శిల్ప ఖండములను కొన్నయెడల మీరు—కులాలి రంగు ఏమనుమండి—ప్రతిరకము లభింపగలవు.


ఇత్తడికమ్మిలో లోహపు బిగింపబడిన విలువైన గృహోపకరణములు, లేక దంతపు బొమ్మలనుండి, అతి నాజూకైన పన్నిని బుటేదారీగా పనిచేసిన వస్తువుల వరకు భారతీయుల శిల్పాల ఊహకు, నేర్పుకు అతీతమైన దేదియు లేదు.

మన జాతీయ సాంప్రదాయ శిల్పకళ పోషింపబడుచున్న యీ శిల్పాల పోషణకు మీరు కొను ప్రతి హస్త నిర్మిత శిల్పఖండము సహకరించునని జ్ఞాపకముంచుకోండి

మీ గృహమునకు శ్రేష్టమైనదీ అలంకరణ యోగ్యము. సాదాకుండ పనినుండి అద్భుతమైన చలువరాతిపనివరకు, భారత శిల్పులు స్వయంగా తయారుచేసిన ఆకర్షణీయము మనోల్లాసకరమైన శిలాఖండములు అనేక రకములైనవి గలవు.

వీనిని వాడి మీ యింటికి అలంకరణ, స్వాభావికత చేకూర్చండి.

## హస్త నిర్మిత శిల్ప ఖండములు



ఆల్ ఇండియా హేండిక్రాఫ్ట్స్ బోర్డు
ఇండియా గవర్నమెంటు

DA 59/589



కృష్ణా లేబరేటరి బెజవాడ

శ్రీవత్స వారి
శ్రీ కాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

పెరీరా వారి
షిమార్
కుటుంబావికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7
53-76


# రావు-కమల

కాని..." ఆగిపోయాడు.

వింటూన్న కమల ఒక క్షణం ఆగి అంది "కాని అని ఆగిపోయారే! చెప్పండి"

"నాకు బెజవాడలో చదవాలని అభిలాషగా ఉండేది. ఆ విషయం ఆయనకూ తెలుసు. అయినా ఇక్కడికి పంపించారు. కాలేజీలో గండంగా ఉంటున్నది మద్రాసు పోటీలయినా లేదు. సంవత్సరానికొక్క తెలుగు సినిమా అయినా రాదు. అసలెలా తెస్తారు ఈ పట్టణమంతా వెతికితే ఏ ఇరవై ఉంటుంటారో ఆంధ్రులు ఇలాంటి ప్రదేశానికి ఆయన నన్నెందుకు పంపారో తెలియదు..."

"మీ నాన్నగారిమీద మంచి విశ్వాసం ఉందిగదా ఏది చేసినా మీ మంచికోరి చేస్తారని?" కనులు కదుపుకుంటూ అంది కమల.

"ఇంతవరకు ఆ మంచేమిటో తెలుసుకోలేకపోయా"

"నిరాశ చెందక మరికొంత కాలం ఓపిక పట్టండి తెలుస్తుందేమో" అంటూ యాపిల్సు ప్లేటు ఇవ్వబోయింది రావుకు.

"వద్దండి ఇంకా తిన్నానంటే 'అంబులెన్సు' తెప్పించాల్సిన శ్రమ కలుగుతుంది మీకు. చెప్పడం మర్చిపోయా. మీ వంట నైపుణ్యం మాకే చాటుతూ..." ఇంతలో ముందు కారు హారన్ అడ్డొచ్చింది రావు ఇవ్వబోయే బిరుదు ప్రదానానికి.

"నాన్నగారొచ్చినట్లున్నారు. పరిచయం చేస్తా రండి" గది బయటకొస్తే డ్రయివరెదురయి అన్నాడు "అమ్మగారూ! మిమ్మల్ని వెంటనే పదమని చెప్పారు దొరగారు 'కాంపు'కు వెళ్లాలట"

"అయితే, నే సెలవు తీసుకుంటాను. ఎస్సే టేబిల మీద పెడతాను. గుడ్ నైట్" రావు బయల్దేరాడు.

రెండురోజుల తర్వాత ఎస్సే తిరిగి ఇస్తూ కమల అంది. 'అవకాశం ఉన్నపుడు వస్తూండండి పరాయి యిల్లనుకోక.'

"పరీక్షలు దగ్గరకువస్తున్నాయి గదండి. ఇంటికి వెళ్ళబోయేముందు ఓ మారొస్తా" అన్నాడు రోజూ వస్తే బావుంటుందని మనసు గోల పెడుతున్నా

ఆఖరి పరీక్షరోజున బయటికొస్తుంటే కమల పిల్చింది. "రావుగారూ! రేపు సాయంత్రం బయల్దేరుతారుగదూ యింటికి! స్టేషనులో కలుసుకుంటా" నంటూ వెళ్ళిపోయింది. తెలబోయి చూస్తున్న రావుతో మళ్ళీ అన్నది "మీరు వెళ్ళేవిషయం నాకెలా తెలిసిందనుకుంటున్నారా! ఇప్పటికే బుర్ర వేడెక్కి ఉంటుంది. పరీక్షలు వ్రాసి అనవసరమైన ఆలోచనలు చేయకండి నాన్నగారు వారంరోజుల క్రితమే బెజవాడ వెళ్లారు ఆయన మిత్రులు రమ్మంటే. టిక్కట్లు రిజర్వు చేయించారు మనిద్దరికీ..."

రావుకో అనుమానం తట్టింది. తనే చెప్పి ఉంటాడు పరీక్షలయిన మరునాడే వెళ్తానని. ఆ మాత్రానికి పరిశోధించి తెలుసుకున్నట్లు చెబుతుందీ అమ్మాయి. అయినా నాలుగు రోజులాగి వాళ్ళనాన్న తీసుకుపోతే ఎంత బాగుండేది! 'దక్కని అవకాశం కోసం ఇలా బాధపడతావెందుకు సంతోషించక?' మనసు సమాధానమిచ్చింది.

మరునాడు రావుస్టేషనుకు చేరేప్పటికి కమల తనకోరకు ఎదురుచూస్తోంది. "ఇంత ఆలస్యం చేశారేం పది హేను నిమిషాలే మిగిలింది. టిక్కట్లు తీసుకున్నా పదండి మన క్లాసుమేట్సు వచ్చారు." రేడియో న్యూసందిచ్చింది.

"మిస్టర్ రావ్! పెళ్లి చేసుకోబోతూ టీపార్టీ ఇవ్వకపోయినా మాటవరసకైనా చెప్పలేదే!" సురేష్ ప్రశ్నించాడు.

తన పెళ్ళి నిశ్చయం తనకు తెలియకుండానే నెలాగా చెప్పేది!

'టీపార్టీ కేంగాని..."

"ఆపని పూర్తిచేసిందిలే మీ కమలాదేవి" శారద అందుకొన్నది. తనకమలా! వెళ్ళమంటి గాని పోలేసుగదా. కను లేమనుకుంటుందో. ప్రక్కకు తిరిగాడు. ఆమె నవ్వుతోంది. అర్థం ఏమిటి? మిస్టర్ రావ్! ఆమె ప్రక్కన మంచో ఫోటో తీసుకుంటాం, జ్ఞాపక చిహ్నంగా" అంటూనే నవీన్, రావును కమల ప్రక్కకు తీసుకొచ్చాడు. సురేష్ స్నాప్‌షాటు తీశాడు.

రావుహృదయం దడదడలాడింది ఈ విపరీతానికి. కమలమాత్రం నిబ్బరంగా ఉంది. రావు పరిస్థితికి మరింత నవ్వు తెప్పిస్తుంది. బండి కూత వేసింది. ఇద్దరూ ఎక్కారు. గుడ్‌బైలు, సెల్యూట్లు జరుగుతూనే ఉన్నాయి. బండి ప్లాట్‌ఫారం దాటింది. పక్కన బెర్తుమీదకుపోయి కూర్చున్నారు తన చేతిలోని 'గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ' ఇచ్చింది కమల, రావుకు.

తీసుకుంటూనే అన్నాడు: "ఇపుడే స్టేషనులో కొన్నారా."

"కొనలేదు..."

"మరి—"

"మాదండి ముందు పేజీ."

రావు చూశాడు. తామిద్దరికి మిత్రులిచ్చిన బహుమతి కాని ఒకే పుస్తకాన్ని ఇద్దరిలా పంచుకోవటం?

"మీరే తీసుకోండీ పుస్తకాన్ని" రావివ్వబోయాడు.

'అనిమిటే మనిద్దరికీ ఇస్తే — మీరు..."

"కానిదెలా సాధ్యం?"

"అసాధ్యం అని మీరెలా అనగలరు?" కమల రావుచూపుల్లో చూపు కలిపింది అర్థమయిందన్నట్లు.

రావుమనసు ఒక్కసారిగా ఉప్పొంగింది. బరువెక్కిన హృదయం తేలికయింది. వాళ్ళింతా అన్నమాటలు, చేసినపనులు

యిష్టమయే నవ్వుతూ పోతుందన్న మాట... ఎప్పుడు నిగుర పట్టిందో! ఎన్ని కలలు కన్నాడో! కళ్ళు తెరచి చూస్తే తెల తెల వారుతోంది కమల ఇంకా లేవ లేదు. ప్రశాంతంగా నిదురపోతోంది. నిజంగా కమల తనదైతే ఎంత అదృష్టవంతుడు! కాని నాన్న వ్యతిరేకిస్తే? ఏమైనాసరే, నాన్నను ఒప్పించాలి. బ్రతిమాలుకోవాలి. లేకపోతే.. ...

మేల్కొన్న కమల ప్రశ్నించింది: "...లేవటంతోటే అలా దివల్లోపడి కొట్టుకుంటున్నారే? లేవండి ముఖాలు కడుక్కుంటే, వచ్చే స్టేషన్లో టీ త్రాగొచ్చు."

మధ్యాహ్నం భోజనం, సాయంకాలం పండ్లు, రాత్రిభోజనం అన్నీ సవ్యంగానే జరిగాయి. కమలతో మాట్లాడుతూనే ఉన్నాడు. అయినా మనసు ఆలోచిస్తూనే ఉంది ఏ పథకం వేస్తే తన అభిలాష నెరవేరుతుందోనని. తెల వారితే బెజవాడ వస్తుంది ఒకవేళ నాన్నగారు స్టేషనుకు వస్తే! కమలను పరిచయం చేయటమా. మానటమా!...నిద్రలో కూడా మనసు పని చేస్తూనే ఉంది. నాలుగు గంటలకు రావును మేల్కొల్పింది కమల మరోగంటలో విజయవాడ వస్తుందని.... బెడ్డింగులు చుట్టి. పెట్టెలు బిగించి బెంచిమీద పెట్టి కూర్చున్నారు.

రావు మనసు త్రొక్కిసలాడుతోంది చాలా మాట్లాడాలి. తెలుసుకోవాలి

"కమలా!.."

"ఊ!..."

'పదినిమిషాల్లో జేరిపోతాం. మనసదోలా లేదూ?"

"ఎందుకు?"

"భలే! ఆ పుస్తకం మధ్దర దగ్గరగా ఉండాలంటే ఓ ప్లాను వేయరాదూ..." నవ్వి ఊరుకుంది. రావుకి ఉత్సాహం వచ్చింది. తనొక్కడూ ప్రయత్నించేస్తే చాలదూ! కమల ఉంటే రెండురోజుల్లో నాన్నను ఒప్పించలేదూ. కమల వాళ్ళ నాన్నతో తన కోరిక చెప్పకూడదూ. తనకు సహాయం చేస్తే తప్పుతుంది. ఆడవాళ్ళంతా ఇంతే. ఒట్టి స్వార్థపరులు. కపటమెరుగుండా నే తన కోర్కెలను ...తీర్చుకుంటారు...

బెజవాడ స్టేషనులో ఆగింది బండి. కూలీలను సామాను దింపమని రావు క్రిందకు దిగాడు. తమయింట్లో పని చేసే రాజయ్య దగ్గరకు వస్తూనే 'చినబాబుగారూ! నాన్నగారు రాలేకపోయారండీ" అటూ ఇటూ చూసి అడిగాడు "చిన్నమ్మగారు లేరండీ?"

"చిన్నమ్మగారెవర్రా" తెల్లబోయి మాట్లాడుతున్నాడేమోనని అనుమానం కలిగింది రావుకు.

"కమలమ్మగారండి మీతోటి సాగనంపారు! ఆవిడ గారండీ" పూర్వకం పూని చెపుతున్నాడేమోననిపించింది.

రాజయ్య చెప్పి అందుకున్నాడు "పెద్దయ్యగారూ కమలమ్మ నాన్నగారూ చెప్పారండీ మీరు కూడా తెలుసుకున్నారని.


రావు ఉక్కిరి బిక్కిరయ్యాడు. కమల నాన్న. తననాన్న మిత్రులన్నమాట. కమలకు తెలిసి ఈ నాటకమంతా? అంత దూరం తనను పంపటంలో నాన్న ఉద్దేశం.. తలెత్తి చూశాడు కిటికీలోంచి కమల కిలకిలా నవ్వుతోంది. ఎంత టక్కరి? ఒక్క మాటైనా చెప్పింది ఈ విషయం! ఇంత అతి నిగ్రహంతో తెలుగువాళ్ళకే కదా ఉంటేనా?

"ఏమిటాలోచిస్తున్నారు? ఇంకా మీ నాన్నగారేమైనా అంటారనా!"

'కాదు ఇంత టక్కరిపిల్లతో జీవితంలో ఎన్నిసార్లు ఓడిపోవాలోనని." ఒకరొకరి కళ్ళలోకి చూసుకున్నారు నిర్భయంగా తృప్తిగా. ★


అందరికీ
ఒక్కటే....






**COSMICA**
**TALCUM POWDER**

కాస్మికా
టాల్కమ్ పౌడరు

కుటుంబానికంతకూ మంచిదైన కాస్మికా టాల్కమ్ పౌడరుకే యిక మీరెప్పుడూ వాడండి. అతి కోమలమైన చర్మానికికూడా ఎంతో ప్రియమైనది 'కాస్మికా' చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. అంతే కాక ఎక్కువ కాలపు స్వచ్ఛతను సాయంకాలం వరకు అలాగే ఉంచుతుంది.

కాస్మికా-చర్మసౌందర్యానికి ఒక కానుక

3 సైజులలో లభించును.
పెద్దది
చిన్నది
అనేక వాసనలలో
స్నోవైట్ &
పింక్

కాస్మికా కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-1.
ఆంధ్రరాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు: M/s. స్వతంత్ర ఏజెన్సీస్, విజయవాడ-2

**FREE**

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుంచుటకు గాను, గొప్ప వైద్యుల సలహాలు ఉచితముగా చెప్పబడును. వయస్సు, రోగ సూచనలు చెప్పవలయును.

Contact.
MADAN MANJARI PHARMACY
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంటు:
Honesty, Tea Depot, opp, Plaza Cinema Dadar, Bombay.

పండిత డి. గోపాలాచార్యులవారి
**జీవామృతం.**
ఆరోగ్యానికి
బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17